
కథ



# శాంతిపర్వం

- శ్రీమతి కె. వసంతలక్ష్మి

నా మనసంతా దట్టమైన మంచుపొరలాంటి విషాదం ఆవరించింది. మా అబ్బాయి సునీల్ అమెరికాలో ఎమ్మెస్ చేసి, అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు. మా అమ్మాయి శిల్పకూడా అక్కడే పి.హెచ్.డి చేస్తోంది. పిల్లలిద్దరి కోసం నెట్ ఫోన్‌లో ప్రయత్నించాను. మా అబ్బాయి దొరకలేదు. మా అమ్మాయితో చెప్పాను, వాసు తాతగారికి ఆరోగ్యం బావుండలేదు, నేను నాన్నగారు నేరోజీ క్యాంపుకు వెళ్తున్నాము, రెండు రోజులపాటు హైదరాబాద్‌లో ఉండటం లేదని, అన్నయ్యతో కూడా చెప్పమని చెప్పాను. ఈయన తాపీగా రాత్రి తొమ్మిదిగంటలకు ఇంటికి చేరుకున్నారు. నేను కోప్పడ్డాను. విషయం తెలిసి బాధపడ్డారు. ఇల్లు తాళ్ళాక నుండి మా వాసు పెదనాన్నగారి మనవడు శ్రీధర్ ఫోన్ చేసాడు. పెదనాన్న అంతిమ ఘడియల్లో ఉన్నారని, తను, వాళ్లావిడ మల్లిక, కొడుకు అనిరుద్ వెంటనే నేరోజిక్యాంపుకు కారులో బయలు దేరుతున్నామని చెప్పాడు. మేము యల్.బి.నగర్‌లో ఉంటాం. దారిలో ఆగి మమ్మల్ని కూడా తీసుకు వెళ్తామని చెప్పాడు. ఈయన బయ టకు వెళ్లారు. కబురు చెప్పడానికి తన దగ్గర సెల్ ఫోన్ లేదు. మేము తరువాత వస్తామని శ్రీధర్‌తో చెప్పాను. శ్రీధర్ మాపెదనాన్న గారి కూతురు కొడుకు, కోడలు, మనవలు భరత్‌నగర్‌లో ఉంటారు. వాళ్లలో అరుణ్‌కు ఫోన్ చేసాను. వాళ్లు మా వదిన వసుంధర, మిగతా బంధువులు క్యాంపుకు బయలు దేరుతున్నామని చెప్పారు. నేను వెంటనే గుడివాడ ఫోన్ చేసి మామావయ్యగారి అమ్మాయి మంజూషకు, భువనేశ్వరి అక్కకు చెప్పాను. పక్క గ్రామం చౌటపల్లి ఫోన్ చేసి మా నాన్నగారికి, మా మూడవ పెదనాన్న కరంచంద్ గారికి కబురు తెలియజేసి, వెంటనే క్యాంపుకు బయలు దేరమని చెప్పాను.

కాస్త చూస్తుండమని పక్కింటి వాళ్లతో చెప్పి ఇద్దరం బయలు దేరాము.


తీరా బస్టాండ్ చేరుకున్నాక, అయిజ, వెళ్లే చివరి బస్సు వెళ్లి పోయిందని చెప్పారు. ఏం చేయాలో తోచలేదు. గద్వాల వెళ్లే బస్సు కూడాలేదు. ఈయన విచారిస్తే, కర్నూలుకు వెళ్లే ఎక్స్‌ప్రెస్‌లో కర్నూలుకు సరాసరి టికెట్ తీసుకుని, మధ్యలో ఎర్రవల్లి దగ్గర దిగిపోయి, అక్కడ నుండి వెళ్ళవచ్చునని చెప్పారు.

బస్సులోనేను కిటికి ప్రక్కన కూర్చున్నాను. కాసిని మంచినీళ్లు తాగి, నిస్సత్తువగా కళ్లుమూసుకున్నాను. పెదనాన్నను తల్చుకుంటేనాకు దుఃఖం ముంచుకు వచ్చింది. మా వారు నా పరిస్థితి గమనించి, నన్ను కదిలించకుండా ఊరుకున్నారు.

000

మాది గుడివాడ దగ్గర చౌటపల్లి గ్రామం. ఊరుచుట్టూ పచ్చని పంట చేలు... పాడి పంటలతో కళకళలాడుతుండేది. మా ఊరిలో తూర్పు చెరువు, పడమర చెరువు, చిన్న చెరువు అని మూడు చెరువు లుండేవి. వాటి నిండా కలువపూలు, తామరపూలతో గట్టుచుట్టూ కొబ్బరి చెట్లతో ఎంతో శోభాయమా నంగా ఉండేవి. పడమటి చెరువు గట్టున హైస్కూలు ఉండేది. స్కూలు విడిచి పెట్టినాక, నేను నా స్నేహితు రాళ్లు నిరంతరం ఆటపాటల్లో మునిగితేలుతూండే వాళ్లం! అందమైన వెన్నెల రాత్రులలో కొబ్బరి ఆకుల చాటునుండి తొంగి చూసే వెండి జాబిల్లి సాక్షిగా ఆడుకునేవాళ్లం. భయమంటేఏమిటో మాకు తెలీదు. గ్రామంలో అంతచక్కని, ప్రశాంతమైన వాతావరణం ఉండేది. నా బాల్యమంతా ఎంతో మధురంగా గడిచి పోయింది. అదొక స్వర్ణయుగమని చెప్పవచ్చు.

మానాయనమ్మ వెంకటసీతమ్మగారు గొప్ప స్వాతంత్ర్య సమర యోధురాలు కాదు. జైలుకు వెళ్ల లేదు. కాని, మహాత్మాగాంధి మా గ్రామం మీదుగా ముదినేపల్లి వెళ్లారట. ఆయనను దర్శించుకుని, స్వాతంత్ర్య సమరానికి తన వంటి



మీద ఉన్న నగ లన్నీ భక్తితో సమర్పించింది. అక్కడితో ఆగిపోలేదు. అప్పటికే మా పెదనాన్న శ్రీనివాసరావు జన్మించారు. తనకి మళ్లీ ముగ్గురూ కొడుకులేపుడతారని ఏదైనా భవిష్యవాణి వినిపించిందో ఏమోకాని, తరువాత పుట్టిన వారికి వరసగా మోహన్‌దాస్, కరంచంద్, గాంధీ అని పేర్లు పెట్టుకుంది. అలా ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఆ మహనీయుని పేరుతో, తన ముగ్గురు కొడుకులను నోరారా పిల్చుకుని తరించింది. నేనెప్పుడూ మానాయనమ్మ వెనకే తోకలా తిరుగుతూండేదానిని. నేనంటే చాలా ఇష్టం. తనెప్పుడూ చివరి రోజుల వరకు హార్లిక్స్ తాగేది. నేనుమాత్రం హార్లిక్ తింటూండేదాన్ని.

000

పంటకోతలు పూర్తయి, కుప్పలు నూర్చినాక ధాన్యం బస్తాలు ఇంట్లో వరండాలో, అరుగులమీద ఎత్తుగా రాటుకట్టేవారు. మేము వాటిపైన ఎక్కి పుస్త కాలు చదువు కునేవాళ్లం. ఆటలు ఆడుకునేవాళ్లం. టిఫిన్‌లు, భోజనాలు పైకే అందించేవారు.

నేను పుట్టక ముందే, మా పెదనాన్న వ్యవసాయం కోసం మహబూబ్‌నగర్ జిల్లా అయిజ దగ్గర నౌరోజి క్యాంపుకువెళ్లి పోయారు. ఆయన అసలు పేరు శ్రీనివా సరావు. అందరూ వాసుగారని పిలిచేవారు. నైజాము లో ఉండేవారు కనుక, మేమంతా నైజాము పెద నాన్నఅని, నైజాము పెద్దమ్మ అని పిలిచేవాళ్లం. మాత్రండులు నలుగురు అన్నదమ్ములు. మోహన్ దాస్ గారికి ఇద్దరు ఆడపిల్లలు. మిగిలిన ముగ్గురికి ఒక్కొక్కాడపిల్ల. నన్ను, మా అక్కలను తన కూతురుతో సమానంగా ఆదరించేవారు. ప్రేమాభి మానాలు కురిపించేవారు. తెల్లని మల్లెపుల్లులాంటి పంచె...చొక్కాతో కారు దిగుతుంటే, రాజసం ఉట్టిపడేది. పైకి ఎంత ధీర గంభీరంగా ఉండేవారో, మాతో అంత సుతిమెత్తగా మాట్లాడేవారు. మా నైజాము పెద్దమ్మ కమలమ్మ... నిజంగానే నూరు సుగుణాల శీత పత్రకమలం! మనుషులంటే, ఎంత ఆపేక్షో చెప్పలేము.

ఆ రోజుల్లో మా పెదనాన్న తన కూతురికి పదిఎకరాల సుక్షేత్రమైన మాగాణి ఇచ్చి ఎంతో వైభవంగా వివాహం జరిపించారు. ఆ పెళ్లి గురించి ఇప్పటికీ గొప్పగా చెప్పు కుంటారు. మా బావగారు వ్యవసాయ శాస్త్ర పట్టభద్రుడు. గొప్ప సాహిత్యాభిలాషి. నవ్యనవనీత సమానమైన మనసు. వాళ్ల ఇల్లు ఒక పెద్ద గ్రంథాలయం. నేను మొదట సంవత్సరం బి.ఎ. పరీక్షలు వ్రాసాను.

ఒకదేశ చరిత్రలో యాభై ఏళ్ల కాలం చాలా చిన్నది కావచ్చు. కాని ఒక మనిషి జీవితంలో యాభై ఏళ్ల కాలం చాలా పెద్దది. సుమారు యాభైఏళ్ల క్రితం మా పెదనాన్న కృష్ణాజిల్లా చౌటపల్లి గ్రామం నుండి మహబూబ్‌నగర్ జిల్లా అయిజ సమీపంలో నౌరోజి క్యాంపుకు వలస వెళ్లారు. అక్కడ పొలాలు కొని, రాళ్లు రప్పలు చదును చేయించి... తన రక్తాన్ని స్వేదంగా మార్చి...వ్యవసాయం చేసి, రతనాలు పండించారు. అనేకమందికి ఉపాధి కల్పించారు. తనుకూడ అభివృద్ధి చెందాడు. అరవయ్యవ దశకంలో, కోస్తాప్రాంతం నుండి చాలామంది రైతులు తెలంగాణాలోని మహబూబ్‌నగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు, కర్ణాటక రాష్ట్రానికి, నాగపూర్ వలస వెళ్లారు. అలాగే కరీంనగర్, వరంగల్ జిల్లాల నుండి సూరత్, బొంబాయి, గల్ఫ్ దేశాలకు ఉద్యోగ, వ్యాపార నిమిత్తం వలస వెళ్లారు. వలసలనేవి ఏ ఒక్క ప్రాంతానికో, దేశానికో పరిమితమైనవి కావు. అదొక ప్రపంచ పరిణామం!


ఆ రోజుల్లో మా పెదనాన్న తన కూతురికి పదిఎకరాల సుక్షేత్రమైన మాగాణి ఇచ్చి ఎంతో వైభవంగా వివాహం జరిపించారు. ఆ పెళ్లి గురించి ఇప్పటికీ గొప్పగా చెప్పు కుంటారు. మా బావగారు వ్యవసాయ శాస్త్ర పట్టభద్రుడు. గొప్ప సాహిత్యాభిలాషి. నవ్యనవనీత సమానమైన మనసు. వాళ్ల ఇల్లు ఒక పెద్ద గ్రంథాలయం. నేను మొదట సంవత్సరం బి.ఎ. పరీక్షలు వ్రాసాను. సెలవులకు మాపెదనాన్న నన్ను గుడివాడ నుండి నైజాముకు తీసుకువెళ్లారు. అయితే, ఊరు ఇంకొక పదికిలోమీటర్లు దూరం ఉండగా, నేనే అడవిలోకి రాను, నన్ను వెనక్కి గుడివాడ తీసుకుపొమ్మని పేచీపెట్టాను. నాకు నచ్చచెప్పి, బతిమలాడి క్యాంపుకు తీసుకెళ్లారు. ఈ విషయం నవ్వుతూ మావారికి చెప్పేవారు. మా ఆయన సందు దొరికిందిక దాని, 'ఇప్పటికీ అంతేనండి తీరా, చివరవరకు వెళ్ళాక వెనక్కి వెళ్లిపోదామంటుంది' అని జోక్ చేసారు.

000

అయితే కాలం ఎప్పుడూ ఒకేరీతిలో ఉండదు కదా! నైజాములో వ్యవసాయానికి గడ్డుకాలం వచ్చింది. ఎగువ రాష్ట్రంవారు తుంగభద్రను చెరబట్టారు. నదీజలాల ఒప్పందాన్ని తుంగలో తొక్కి, అయిదు వేల ఎకరాలకు బదులు నలభైవేల ఎకరాలు సాగుచేసుకుంటున్నారు. ఫలితంగా, దిగువన ఉన్న భూములన్నీ ఎడారులయ్యాయి. రెండు పంటలనుండి, ఒక పంటకు కూడా నీరు గగన మయింది. దానికి తోడు అతివృష్టి అనావృష్టి!! వ్యవసాయ మంటేనే, ఋతుపవనాలతో ఆడేజూదం. అందుకే భారతీయ రైతు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి, అప్పుల్లో మరణిస్తాడు. మా పెదనాన్న గారి వైభవం మసకబారింది. ఏళ్ల తరబడి నీళ్లులేక, పంటలులేక, నష్టాలను భరించలేని స్థితి.

ఆయన సుదీర్ఘమైన జీవితంలో ఎన్నో ఎడిదుడుకులు ఎదుర్కొన్నారు. రెండు వేర్పాటు ఉద్యమాలు చూసారు. పల్లెల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే సామాజిక విప్లవాలు చూసారు.

వ్యక్తిగత జీవితంలో కూడా ఆయన సంతోషంగాలేరు. మా అక్క ఆస్తిహారతి కర్పూరంలా హరించుకుపోయింది. మా బావగారు గుండెపోటుతో మరణించారు. ముగ్గురు కొడుకులతో మా అక్క పుట్టింటికి చేరింది. మరొక పక్క మా పెదనాన్న కొడుకు వివాహం చిక్కుల్లో పడింది. అతను ద్వితీయ వివాహం చేసుకున్నాడు. మా వదిన ఆగ్రహించి, తన ముగ్గురు కొడుకులతో పుట్టింటికి వెళ్లిపోయింది. అనారోగ్యంతో మా



అన్నయ్య కూడా చనిపోయాడు. ద్వితీ య కళత్రం కూడా, పదేళ్ల పిల్లతో, మా పెదనాన్న దగ్గరే చేరుకుంది. కొడుకు, అల్లుడు తనకంటె ముందు పోవడం ఎంత విషాదం!

ఇద్దరు రెండు చేతుల వంటివారు. రెండు చేతూలూ లేకుండా ఈ సంసారసాగరాన్ని ఎలా ఈదాలి? మా పెదనాన్న స్థిత ప్రజ్ఞుడు. కష్టాలకు తల వంచలేదు. జీవి తాన్ని చూసి భయపడ లేదు. గొప్ప ఆత్మగౌరవం, స్వాభిమానం ఉన్నవ్యక్తి. మేరునగధీరుడు. ఆరుగురు మనవల కోసం నడుంబిగించారు. వారికి విద్యాబుద్ధులు నేర్పించారు. కొడుకు, తీర్చవలసిన బాధ్యతలను తాను నెరవేర్చారు. మనవలంతా అనర్ఘరత్నాలవంటివారు. తాత గారి నుండి పట్టుదల, అంకిత భావం, మానవీయ విలు వలు నేర్చుకుని ప్రయోజకులయ్యారు.

ఎంతో వైభవంగా ఉండాల్సిన మా అక్క జీవితం, ఇలా అయిందని నామనస్సు తరుక్కుపోతుంది. తను మాత్రం నీళ్ల బిందెను ఎత్తుకున్నంత అవలీలగా కష్టాలను తలకెత్తుకుంది. చిరునవ్వు చెరగనీయదు. పసిపాపలా నవ్వుతుంది. చిరునవ్వు చెరగనీయదు. ఎంతయినా, ఆ తండ్రి కూతురు కదా!

000

బస్సు ఎర్రవల్లి చేరుకుంది. అక్కడ నుండి వేరే బస్సులో అయిజ వెళ్లినెమ్మదిగా 'నౌరోజి క్యాంపు' చేరుకున్నాము. పెదనాన్న పార్థివ దేహాన్ని చూడగానే నాకు దుఃఖం ఆగలేదు. మమ్మల్ని ఎంతగానో ఆదరించిన ప్రేమైక మూర్తి ఇకలేరు. కాసేపటికి, గుడివాడ నుండి మానాన్న, మూడవ పెదనాన్న వచ్చారు. శ్రీకాంత్, కిషోర్ ఏర్పాట్లు చూస్తున్నారు. ఆత్మీయ బంధువులంతా, ముమ్మారు ప్రద క్షణం చేసి, పూలుజల్లి నివాళులర్పించారు. చివర ప్రయా ణం మొదలైంది. ఈయన కూడా అనుసరించారు.

000

బస్సు ఎర్రవల్లి చేరుకుంది. అక్కడ నుండి వేరే బస్సులో అయిజ వెళ్లినెమ్మదిగా 'నౌరోజి క్యాంపు' చేరుకున్నాము. పెదనాన్న పార్థివ దేహాన్ని చూడగానే నాకు దుఃఖం ఆగలేదు. మమ్మల్ని ఎంతగానో ఆదరించిన ప్రేమైక మూర్తి ఇకలేరు. కాసేపటికి, గుడివాడ నుండి మానాన్న, మూడవ పెదనాన్న వచ్చారు. శ్రీకాంత్, కిషోర్ ఏర్పాట్లు చూస్తున్నారు. ఆత్మీయ బంధువులంతా, ముమ్మారు ప్రద క్షణం చేసి, పూలుజల్లి నివాళులర్పించారు. చివర ప్రయా ణం మొదలైంది. ఈయన కూడా అనుసరించారు.

మా పెదనాన్న ఎప్పుడూ చెప్పేవారు, ఈదేశంలో శాంతి సౌభాగ్యాల్ని కాపాడేది రైతు లేనని. ప్రభుత్వం, పోలీసులు, కోర్టులుకాదట! బెంగాలు కరువు, బీహారు కరువు, రాయలసీమ కరువు వంటి భయంకరమైన కరువుల బారిన పడకుండా, ఈదేశ ప్రజల్ని కాపాడింది రైతులు. తిండి గింజలకోసం, భిక్షా పాత్ర చేతపట్టుకుని, పాశ్చాత్య దేశాల ముందు మోకరిల్లకుండా, సస్యవిప్లవంతో సమృద్ధిగా ఆహార ధాన్యాలు పండించి, దేశ ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది రైతులు. పూర్వం దేశ జనాభా ముప్పై కోట్లు ఉన్నప్పుడు, రైతులు ఎకరాకి అయిదారు బస్తాల దిగుబడి నిచ్చే అక్కుళ్లు, కృష్ణకాటుకలు వంటివరిరకాలు పండించేవారు. ఇప్పుడు దేశ జనాభా నూట పన్నెండు కోట్లకు పెరిగింది. ఇప్పుడు కూడా రైతులు ఎకరాకి అదే అయిదారు బస్తాలు పండిస్తే, ఆకలితో ఈ దేశం ఏమయ్యేది? పురాణాల్లో ఒకే మహర్షి క్షుద్బాధ తట్టులేక, కుక్క మాంసం తిని ప్రాణం నిలబెట్టుకున్నాడట. ఇప్పుడైతే, మనషులను మనుషులు చంపుకుని తిని ఉండేవారు. అంతర్యుద్ధం వచ్చి ఉండేది. ఎకరాకు నలభైకి పైన బస్తాలు పండించి, రైతులు ఈ దేశ ప్రజల ఆకలి తీరుస్తున్నారు. అందుకే దేశం ఈ మాత్రమైనా శాంతి సౌభాగ్యాలతో ఉంది! నిజానికి నోబుల్ శాంతి బహుమతి ఇవ్వవలసింది, అమెరికా అధ్యక్షుడైన ఒబామాకు కాదు. నూటపన్నెండు కోట్ల మందికి తిండి గింజలు పండిస్తున్న భార తీయ రైతులకు ఇవ్వాలి!! ఇదీ ఆయన ఆలోచనా ధోరణి!

మనం తినే ఆహారధాన్యాలు, పాలు, పండ్లు, కంప్యూటర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోలేము కదా. అయినా రైతుల పట్ల కృత జ్ఞత లేనిజాతి మనది! ఇటీవల కాలంలో ఆకాశాన్నంటిన వ్యవ సాయ ఉత్పత్తుల ధరలు, రెండవ సస్య విప్లవం ఆవశ్యకతను నొక్కి చెబుతున్నాయి. ఈ దేశంలో రైతులకు న్నన్ని బిరుదులు ఎవరికీ లేవు. అన్నదాత, జైకిసాన్, భూమి పుత్రుడు, రైతేరాజు!! కాని వాస్తవం దానికి పూర్తి విరుద్ధంగా ఉంది. అప్పుల బాధలు పడలేక, వందలాదిమంది రైతులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారు. మనం స్పందించడానికి కూడా, నోరు రానంతగా మొద్దు బారిపోయాము. రైతుల ఆత్మహత్యలు ఏనాగ రిక దేశగౌరవానికి ప్రతీక?

మా పెదనాన్న అర్థశతాబ్దం పాటు ప్రేమించి, శ్రమించి, తపించి, జీవితాన్ని ధారపోసిన పొలంలోనే అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకున్న పాతిక ఎకరాల పొలం ఆరుగురు మనవలకు, ఒక మనవరాలికి న్యాయమూర్తిలా సమంగా పంచిపెట్టారు. ఆ ఋషితుల్యునికి, కర్మయోగికి నివాళులర్పించి, భారమైన మనసుతో హైదరాబాదు చేరుకున్నాము. ఒకరైతు ప్ర స్థానం, ఆయన పాటించిన విలువలు, అంకిత భావం, మానవ సంబంధాలు...ఇవన్నీ అమెరికాలో ఉన్న మాపిల్లలిద్దరికి అర్థమయ్యేలా వివరించి, వారు కూడా వాటిని ఆచరించేలా చెయ్యాలని గట్టిగా నిర్ణయించుకున్నాము.